

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 12 మార్చి 2026 పేజీలు 8


నేడు జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్లకు

# ఒకరోజు శిక్షణ శిబిరం

- హాజరు కానున్న జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎం.ఎల్.సి.లు, ఎంఎల్.ఏ.లు
- ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నేడు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ( కలెక్టరేట్) సమీపంలోని అనంత మారుతి గార్డెన్, ఫంక్షన్ హాల్‌లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు కార్పొరేటర్లకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్‌హాల్‌లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించి తర్వాత అనంత మారుతి గార్డెన్, పంక్షన్ హాల్‌ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ నేడు నిర్వహించనున్న ఒకరోజుశిక్షణకు జిల్లా ఇంచార్జి మంత్రి,జిల్లా మంత్రులు, ఎం.పి., ఎం.ఎల్.సి.లు, ఎం.ఎల్.ఏ.లు, మేయర్, డిప్యూటీ మేయర్,మున్సిపల్ చైర్మన్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని గ్రామ సర్పంచ్‌లను ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎం.పి.డి.ఓ)లు, కౌన్సిలర్‌లను ఆయా మున్సిపల్ కమిషనర్‌లు, నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ లకు నగర పాలక సంస్థ కమిషనర్ శిక్షణా కార్యక్రమం కు ఆహ్వానించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమావేశంలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు పది థీమ్‌లపై చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,కౌన్సిలర్ లు,కార్పొరేటర్ లకు సంబంధిత జిల్లా అధికారులు వివరించటం జరుగుతుందని అన్నారు. తర్వాత నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్‌లకు రిసోర్స్‌పర్సన్‌లు గ్రామ పంచాయతీ, మున్సిపల్ చట్టం పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఒక రోజు శిక్షణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని మిగతా 2లో

# గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

- విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వెల్దండ. సూర్య న్యూస్.** గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ. గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ఆయన ఆకస్మికంగ తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ లో సరుకులు చెక్‌చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం. విద్యార్థుల సౌకర్యాలు. భౌతిక వసతులు. క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి. విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని. సంస్థ. పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే. వాటిని తక్షణమే ఉన్నతాధికారులు. లేదా తన దృష్టికి మిగతా 2లో



# పార్టీ కోసం పనిచేసే వారికి తప్పనిసరి పదవులు ఇస్తాం

- కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కమిటీలపై ఎమ్మెల్యే మేఘారెడ్డి



**రేవల్లి సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీని మండల స్థాయి బలోపేతం చేసే చర్యల్లో భాగంగా బుధవారం రేవల్లి మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివసేనరెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీతో పాటు అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని పార్టీ కొరకు నిర్వీరమంగా పని చేసి పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు రాజకీయ లేదా నామినేటెడ్ పదవులు మిగతా 2లో

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గద్వాల సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆరోగ్యపరిస్థితి, వారికిఅందుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటివి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ప్రతిరోజు హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్‌లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటేరెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు కూడా తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరి చేయించి అన్ని ఫ్యాన్లు పనిచేసేలా మరమ్మత్తులు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కడా పేషెంట్లు నిలబడకుండ, వారికి సౌకర్యంగా, వేగంగా వైద్య సేవలు అందేలా టోకెన్ సిస్టమ్ అమలు చేయాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసిచార్ట్‌లో రాయాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా, పిచ్చి మొక్కలు లేకుండా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వేసవి నేపథ్యంలో రోగులకు త్రాగునీరు సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పలుచోట్ల ఫ్లోర్, పై కప్పు సంబంధించి ఉన్న లోపాలను సరిచేసేందుకు టీఎస్ఎంఐడీసీ సిబ్బంది రిపేర్ల వివరాలతో నివేదిక అందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసుపత్రిలో భోజనం అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి పౌష్టికాహారం అందించాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ మరియు డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఎంఓ హేమలత, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మాగనూర్ సూర్య న్యూస్ :** అర్హులైన లబ్ధిదారులకు నేడు గురువారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ సురేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులు తీసుకోవాలని తహశీల్దార్ తెలిపారు.

## ఒకరోజు శిక్షణ శిబిరం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు సూచించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పరిశీలించి సూచనలు చేశారు. తర్వాత అనంత మారుతి గార్డెన్, పంక్షన్ హాల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. పంక్షన్ హాల్‌లో వేదిక (డయాస్), షామియానా, సీటింగ్ సదుపాయం, పార్కింగ్ స్థలం, తాగునీటి సౌకర్యం తదితర విషయాలను పరిశీలించి సూచనలు చేశారు.

## గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావాలని. సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా. వ్యక్తిత్వ. నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని. గురుకులాల్లో క్రమశిక్షణ. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

## పార్టీ కోసం పనిచేసే వారికి తప్పనిసరి పదవులు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తప్పకుండా లభిస్తాయని, ఎవరు కూడా నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కొందరికి పార్టీ పదవులు, మరికొందరికి అధికార పదవులు సర్పంచ్/ఎంపీటీసీ/సింగిల్ విండో వంటి స్థానాలు సమకూరతాయని వివరించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గానికి రెండు కొత్తవ్యవసాయ మార్కెట్ యార్డులు, ఐదు సింగిల్ విండో సంఘాలు మంజూరైనట్లు చెప్పారు.పార్టీ భవిష్యత్తు కోసం గ్రామాధ్యక్షులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, బూత్ స్థాయిలో కొత్త అధ్యక్షులను నియమించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు, రేషన్ బియ్యం, పలు రకాల పెన్షన్‌లు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనకబడిపోకూడదని, ప్రతిపక్ష విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. అదే విధంగా జిల్లా లో ఏర్పాటు చేసిన ఏదుల రిజర్వాయర్ నుంచి మండలానికి కానీ, వనపర్తి జిల్లాలోని ఇతర సాగుభూములకు నీళ్లు అందకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, ఓబిసి జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి,ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి,జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, తిరుపతయ్య, రాజేందర్ రెడ్డి, యాదగిరి, జానకి రాములు తదితరులతో పాటు సర్పంచులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ



**మాగనూర్ సూర్య న్యూస్:** అర్హులైన లబ్ధిదారులకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని అడవి సత్యావార్ గ్రామంలో సర్పంచ్ ఆనందమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాంరెడ్డి, మాగనూరు మండల బిజెపి మండల అధ్యక్షుడు జయేనాంద్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా పనిచేయాలి

### - 99 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** గ్రామపంచాయతీ పరిధిలోని అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఉండవల్లి మండలపరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు ఆదేశించారు. గ్రామాల్లోనూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో నివేదిక అందించాలని. పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ నుంచే పరిశుభ్రత పాటించాలని గ్రామాల్లో స్థానికంగా 24 గంటలు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మార్చి 6 నుంచి ప్రారంభమైన 99 రోజుల ప్రణాళిక జూన్ 15 వరకు బాధ్యతతో ఉండి స్థానికంగా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఉపాధి హామీ పథకం ని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వంద రోజులు పూర్తయ్యే విధంగా పని కల్పించాలని పని కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఏ గ్రామపంచాయతీ పరిధిలో 100% పూర్తి చేస్తారు ఆ అధికారికి కలెక్టర్ ద్వారా అవార్డు అందజేసేందుకు చర్యలు తీసుకుంటారని వారు హామీ ఇచ్చారు. ఇచ్చిన టార్గెట్ ను ప్రణాళికను పూర్తిస్థాయిలో అమలుచేసి మండలాన్ని ఉన్నతస్థాయిలో ఉంచాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈసీ సౌజన్య. టెక్నికల్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన మండల అధ్యక్షులను ప్రతిపాదించండి

### - ప్రజలందరికీ సేవ చేసే వారికి ప్రాధాన్యత కల్పిస్తాం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** పదవులు అనేవి బాధ్యతయుతంగా ఉండాలి కానీ, పదవులు తీసుకుని అలంకరణప్రాయంగా ఉండొద్దని, ప్రజలకోసం సేవచేసే సమర్థవంతమైన వ్యక్తులను ప్రతిపాదించాలని పిలుపునిచ్చారు. నిరంతరం పార్టీ కోసం కష్టపడి, నిబద్ధతగా పనిచేసిన కార్యకర్తలను అక్కున చేర్చుకుని సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు బుధవారం గోపాలపేట, ఏదుల కేంద్రాలల్లో మండల పార్టీ అధ్యక్షు, కార్యవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి శివసేన రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి పెద్దపీఠం వేయబోతున్నట్లు తెలిపారు. ఏప్పుడైనా ప్రజలకు నిరంతరమైన సేవ చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.బి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాన్ని చేస్తున్న ప్రతిపక్ష నాయకుల పై నిరాధారణమైన మాటలు మానుకోవాలనీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్పందించి వెంటనే తిప్పి కొట్టే ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే ఎలాంటి వర్గాలు లేకుండా, ఐక్యతగా ఉంటూ పని చేద్దామని, ఏలాంటి అపోహలు లేకుండా అందరం కలిసి మెలిసి పనిచేసే పార్టీని ముందు తీసుకెళ్లాలని , ప్రజలకు సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అజెండా అన్నారు. కొత్తగా ఎన్నుకున్న మండల అధ్యక్షుల కార్యవర్గానికి సంబంధించిన అంశాలపై మాట్లాడారు. మండల అధ్యక్షులుగా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించారు. మండల అధ్యక్షులుగా నియమించిన వారికి త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేనున్న మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఒబిసీ నాయకులు కోట్ల రవి, సీనియర్ నాయకులు తిరుపతయ్య, బ్రహ్మాచారి, సాయి చరణ్ రెడ్డి పాండు సాగర్, రణధీర్ రెడ్డి, మండలాధ్యక్షుడు గణేష్ గౌడ్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు ఆదిత్య,, సర్పంచులు లోకారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జోగు శాంతన్న, శ్రీనివాస్ చారి,శివ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలోఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతావిద్యామందిర్ హైస్కూల్‌లో ఘనంగా స్వపరి పాలనదినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్ చైర్మన్ నరేందర్ తెలిపారు. శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్ చైర్మన్ మాట్లాడుతూ స్వపరి పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు కలెక్టర్ గా సుప్రన్య, సురేష్ ,వరలక్ష్మి, సమీక్ష, డీఈవోగా విజయలక్ష్మి, మనోజ్, నందిని ,ఎంఈఓ గా సాయి శ్రీ ,స్వాతి ,మధులత ,ప్రిన్సిపాల్ గా సోనియా ,స్వప్న, శరణ్య, శ్రీ వాస్తవ ,వెంకటేశ్వర రెడ్డి. పీఇ టీలుగా గణేష్ ,అజయ్, శివమణి, అరుణకిల్, భరత్ కరస్పాండెంట్‌గా ఆదిత్యలుగా వ్యవహరించడం జరిగిందని తెలియజేశారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు పాఠ్యాంశాలు బోధించారని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ సుహారా ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేయడం జరిగిందని తెలియజేశారు.

## ఆత్మకూరు అభివృద్ధికి అడ్డు పడవద్దు కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు అభివృద్ధికి ఎవరు అడ్డు పడవద్దని ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం బిజెపి నాయకులు కొందరు అవగాహన లేకుండా మాట్లాడడం జరిగిందని, జూరాల డాం దగ్గర నిర్మించాలని మాట్లాడటం జరిగిందని ఆత్మకూరు ప్రాంతంలో నిర్మి స్తుంటే ఎందుకు ఈ వివక్ష ఈ ప్రాంత అభివృద్ధి చెందకూడదా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. స్థానిక నాయకులు బిజెపి నాయకులు సమర్థించడం సబబు కాదని అన్నారు. డ్యామ్ సేఫ్టీ ప్రజల రవాణా కు ఉపయోగపడే వంతెనను అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు. డ్యామ్ సేఫ్టీ కోసం నిర్మించే వంతెన నీటిపారుదల శాఖ నిధుల నుండి కాకుండా రోడ్లు భవనాల శాఖ నుండి నిధులు తీసుకొని కట్టమని బిజెపి నాయకులు అంటున్నారు, కానీ ఏదైనా ప్రభుత్వ నిధులే కదా అభివృద్ధిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు ఆత్మకూరులో జరిగే అభివృద్ధి పనులు అడ్డుపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని డ్యాం సేఫ్టీ కొరకు కొత్తపల్లి జూరాల మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ వంతెన పనులు ఆపాలని చూస్తే ఆత్మకూరులో తిరగ లేరనీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ తులసిరాజు జహీర్ బంగారు భాస్కర్ గంగాధర్ గాలి పంపు శ్రీనివాసులు ,బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ ,నాగేష్, దామోదర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసిన ఆది నవీన్ తల్లిదండ్రులు



**పాలమూరు సూర్య న్యూస్:** గత 5 నెలల క్రితం దేవరకద్ర మైనారిటీ బాయ్స్ కొత్తకోట నందు ఏనుగుంట రిజర్వయర్‌లో పడి ప్రమాదవషాత్తు మరణించిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తమ కుమారుడు ఆది నవీన్ కుమార్ మృతి చెందిన విషయం పట్ల తమకు న్యాయం చేయాలనీ జిల్లా కేంద్రంలోని పాతపాలమూరుకు చెందిన ఆది నవీన్ కుమార్ తల్లి దండ్రులు ఆది విష్ణు వర్ధన్ ఆది లావణ్య దంపతులు బుధవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.చైర్మన్ సానుకూలంగా స్పందించి మానవత దృక్పతంతో ప్రభుత్వ జీ. వో లను అనుసరించి సహాయం అందిస్తానని హామీ, జిల్లా కలెక్టర్ కు ఎండార్స్ చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యేను కలిసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను బుధవారం అచ్చంపేట పట్టణంలో గల లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సన్మానించారు. ప్రజాసేవ పరమావధిగా చేస్తున్నందుకు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి రఘుపతి రెడ్డి, యాదయ్య గౌడ్, భరత్, రాజు, ప్రశాంత్ రెడ్డి, జూలూరి నరేష్ బీరం మాధవరెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ... పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొదనపల్లి రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాఠశాలలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీటి సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ పొనగంటి శంకర్ విద్యార్థులకు అవసరమైన బెల్టులు మరియు బ్యాడ్జీలను టిఫిన్ బాక్సులు అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇవి ఉచితంగా అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోధనపల్లి రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ పొన్నగంటి శంకర్, పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ తిరుపతమ్మ ,సక్కుబాయి, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో త్రాగునీటి సమస్య తీర్చడమే నా లక్ష్యం : సర్పంచ్ వాసు రాథోడ్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న రామన్నపల్లి తాండ గ్రామపంచాయతీలో త్రాగునీటి సమస్య తీర్చడమే నా లక్ష్యమని సర్పంచు వాసు రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజలకు వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా కల్వకుంట తండా, సోపరుల కుంట తండా, రామన్నపల్లి తండాలలో మూడు బోర్లు వేసి ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించడం జరిగిందని తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఆదుకుంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామగిరిజన నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి ఎక్కడి సమస్య అక్కడే పరిష్కారం

### - మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట మున్సిపాలిటీలోని 11,12 వార్డులతో పాటు 13వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్యదవ్ బుదవారం ఉదయం పర్యటించి వార్డులోని సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కార నిమిత్తం అధికారాలను ఆదేశించారు కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్, జిఆర్ రెడ్డి మంజుల మున్సిపల్ కమిషనర్ గారు 11 వ వార్డు కౌన్సిలర్ భాగ్యవతి మల్లేష్ సంక్లపూర్, 12 వార్డు కౌన్సిలర్ అప్పిరెడ్డి పల్లి రాము, 13 వార్డు కౌన్సిలర్ లక్ష్మణ్ , గోపాల్ యాదవ్ మరియు మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

## హెచ్‌డిఎన్ పాఠశాల వీడ్కోలు దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఏమ్మెల్యే



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని హెచ్‌డిఎన్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన వీడ్కోలు దినోత్సవం టఫారెవెల్ డేఊవేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు చాలా ప్రత్యేకమైన రోజు, అదే విధంగా చాలా భావోద్వేగభరితమైన రోజు కూడా. మీరు పాఠశాల నుండి వీడ్కోలు తీసుకుంటున్న తరుణంలో, ఇక్కడ గడిపిన ప్రతి క్షణం మీ కళ్ల ముందు కదలాడుతోంది. మొదటగా, మీకు అక్షరాలు నేర్పించి, మంచి మార్గంలో నడిపించిన ఉపాధ్యాయులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.వారి బోధన, క్రమశిక్షణ, మరియు ప్రోత్సాహం మీమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చాయి. ఉపాధ్యాయులు మీకు అందించిన జ్ఞానం, మీ జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తుందని. విద్యార్థుల్లారా మీరు కలిసి చేసిన అల్లరి, ఆటలు, పరీక్షల ముందు పడిన కంగారు, అన్నీ మీకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఇక్కడ మీరు సంపాదించుకున్నది కేవలం చదువు మాత్రమే కాదు, జీవితాంతం గుర్తుండే జ్ఞాపకాలను మరియు నిజమైన స్నేహాన్ని. ఈ బంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. చివరిగా, ఈ ప్రదేశం మీకు ఒక కుటుంబంలాంటి అనుభూతిని ఇచ్చింది. ఎన్నో సవాళ్లను అధిగమించి, కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఈ పాఠశాల మీకు సహాయపడింది. ఇక్కడ నేర్చుకున్న పాఠాలతో, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని, మీరు చదువుకున్న ఈ పాఠశాలకు మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.

## పెద్దకొత్తపల్లి అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాశన

### - ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్-1లో బుధవారం అంగన్వాడి చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు, ఉప సర్పంచ్ మంజుల, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలలిత, అంగన్వాడీ టీచర్ బి. జ్యోతి, వార్డ్ సభ్యురాలు వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎంసీ కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేణుక నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు అంగన్వాడి కేంద్రంలోనే భోజనం చేసి వెళ్లాలని తెలిపారు. గుడ్లు, పాలు ఇంటికి ఇవ్వబడవని తల్లులకు వివరించారు. బరువు తక్కువగా ఉన్న అంగన్వాడి చిన్నారులకు బాలామృతం ప్లస్ తప్పనిసరిగా తినిపించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలలిత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో భోజనం చేయడం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు మంచి పోషణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆశ వర్కర్ రేణుక, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు ఆటపాటలతో సందడి చేయగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థల కేటాయింపు చేయాలి

### - మున్సిపల్ చైర్మన్‌కు పెబ్బేరు మండల గౌడ సంఘం వినతి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలో బహుజన ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు స్థలం కేటాయించాలని పెబ్బేరు మండల గౌడ సంఘం నాయకులు. బుధవారం మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు వద్ద లేదా రంగాపూర్ బైపాస్ రోడ్డు సమీపంలో విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించి కేటాయించాలని విన్నవించారు. ఈ విగ్రహావిష్కరణ ద్వారా బహుజన వీరుని స్మృతిని చాటుకునే అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యవర్గం త్వరితగతిన స్పందించి స్థలాన్ని అప్పగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎస్. రమేష్ గౌడ్, వి. ఉమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి, జి. రాఘవేంద్ర గౌడ్, పి. రాజు గౌడ్ పబ్బ శేఖర్ గౌడ్, కుందేన భాస్కర్ గౌడ్, దామోదర్ గౌడ్, సర్వయా గౌడ్, బలరాం గౌడ్, రామన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మరియు ఇతర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట, సూర్య టౌన్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియం గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్న సివికే ఆల్ స్టార్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముగియడంతో బుధవారం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు జట్టు భావన పెరుగుతాయని పేర్కొన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అన్నారు.ఆట అన్నాక గెలుపోటములు సహజమని సూచించారు.ఈ స్టేడియాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, సీనియర్ నాయకులు కట్ట అనంతరెడ్డి, మల్లికార్జున్, రాజగోపాల్, స్థానిక నాయకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్







ఆదేశించారు. ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నందున వారి విద్యాభ్యాసం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి. వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్. ఎంపీడీవో కృష్ణయ్య. స్థానిక సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్. వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## తై బజార్ వేలంపాటకు దరఖాస్తులు ఆహ్వానం



**చిన్నంబావిసూర్య /మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలంలోని చిన్నంబావి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తైబజార్ హక్కుల వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ అధికారులు ప్రకటించారు.గ్రామ సర్పంచ్ దివ్యశ్రీ అనుమతుల మేరకు ఈ వేలంపాటను మార్చి 14, 2026 తేదీన చిన్నంబావి తై బజార్ వద్ద నిర్వహించ నున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వారు తప్పనిసరిగా రూ. 5000 డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. డిపాజిట్ మొత్తాన్ని మార్చి 13 తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో చెల్లించి, పంచాయతీ కార్యదర్శి నుండి అధికారిక రసీదు పొందాలని ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు సమయానికి దరఖాస్తు చేసి వేలంపాటలో పాల్గొనాలని గ్రామపంచాయతీ అధికారులు కోరారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం





**రేవల్లి సూర్యన్యూస్:** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమ వైద్యులు , మండల వైద్య అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేసి ఆరు రకాల వైద్య సేవలు రేవల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థిని లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని లకు స్త్రీ వ్యాధి నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించడం జరిగింది.రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమ వైద్యాధికారి డా అనిత, డా కిషోర్, పిడియాట్రిక్ డా శరత్ చంద్ర, గనెకలోజిస్ట్ డా శిరీష, డెంటిస్ట్ డా మాధవి, రేవల్లి ప్రభుత్వ వైద్యుడు (కంటి వైద్య నిపుణుడు) డాపవన్ కుమార్ రెడ్డి,జనరల్ పిజిషన్ డా మనీష, పర్మాసిస్ట్ శివకుమార్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ ఓ జ్యోతి, విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వస్పుల బాలుర వసతి గృహంలో హెల్త్ క్యాంప్



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండలంలోని వస్పుల గ్రామంలో గల ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో వైద్యులు విద్యార్థులకు పరీక్షించి దగ్గు మరియు శర్మ సంబంధ వ్యాధులకు మందులను ఇచ్చారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, వైద్యులు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశాంక్, సిహెచ్ఓ అయూబ్ ఖాన్, ఆరోగ్య కార్యకర్త సంపత్ కుమార్, బాబురావు, పారిజాతమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** నూతన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను బుధవారం డీసీసీ అధ్య క్షులు సంజీవ్ ముదిరాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకె అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లా అభివృద్ధిలో తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. అదే విధంగా నూతన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జేఎల్ బి హరిప్రియను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, కార్పొరేటర్ ఉమేర్ కొత్వాల్. నాయకులు రాజేందర్ రెడ్డి, మహ్మద్ అవేజ్ అహ్మద్. బండి మల్లేష్ పాల్గొన్నారు.

# ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో పోలీస్ దర్బార్

### - పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రాధాన్యం
### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల సూర్య న్యూస్ :** బుధవారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీటి.శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై సూచనలు, సమస్యలను ఎస్పీకి వివరించారు. రోజువారీవిధి నిర్వహణకు సంబంధించిన అంశాలను ఎస్పీ స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు మరియు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాల వంటి అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ టి. నరేందర్ రావు, ఆర్ఐలు నరేష్, వెంకట్, హరీఫ్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్, బాలచంద్రుడు తదితర ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి లైసెన్స్ పంపిణీ

### - ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించాలి : జిల్లా కలెక్టర్



**గద్వాల సూర్య న్యూస్ :** లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. ఆయా భూముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

### - నిరవధిక నిరాహార దీక్షలో పాల్గొన్న గొంగళ్ళ రంజిత్ కుమార్



**గద్వాల సూర్య న్యూస్ :** ఖమ్మం జిల్లా వెలుగుమెట్లలో పేదలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లతో వారి నివాసాలు కూల్చేయడం అన్యాయమని, ఇళ్లను కూల్చినచోటే మరో కొత్త ఇళ్లను కట్టించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పాల్గొని పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేస్తున్న న్యాయపోరాటానికి తాము అండగా ఉంటామన్నారు. ప్రజలపై ఎలాంటి చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేదలని ఎంపిక చేసుకొని వారిపై బుల్డోజర్ల ప్రభుత్వం కొనసాగిస్తున్నారని ఇది ముమ్మాటికీ హేయమైన చర్య అని అన్నారు. హైదరాబాద్ నగరంలో పెద్దల యొక్క అక్రమ కట్టడాలను వదిలేసి పేదలపై వారి అధికార అహంకారాన్ని చూపించడం దారుణం అన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసు యంత్రంగాన్ని అడ్డం పెట్టుకుని పేదలపై జులుం ప్రదర్శించడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, మండల నాయకులు ప్రేమ్ రాజ్,మునెప్ప, దొడ్డెన్న,అంజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో కూరగాయల సాగు అద్భుతం శాసనపల్లి గ్రామం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా శాసన పల్లి గ్రామంలో కూరగాయల సాగు అద్భుతంగా జరుగుతుంది గ్రామంలో అందరు రైతులు నారాయణపేట పట్టణం సమీపంగా ఉన్నందున కూరగాయల సాగు అధికంగా శాసన్‌పల్లి గ్రామంలో విస్తరించడం భాగంగా ప్రతి రైతు బోరు బావులున్న రైతులు టమాటా వంకాయ మిరపకాయ ఆకుకూరలు బీరా బెండ సాగుకు ప్రాధాన్యత నిచ్చి ప్రతిరోజు కూరగాయల మార్కెట్ కు కాజా కూరగాయలు అందిస్తున్న సందర్భంగా ఈరోజు మండల వ్యవసాయ అధికారి దివాకర్ గారు శాసనపల్లి గ్రామం సందర్శించడం జరిగింది ప్రతి పొలంలో కూరగాయలను చూసి వంకాయ తోటలో సస్యరక్షణ భాగంగా పురుగులు రాకుండా ముందు దృష్టి పెట్టి మందులు పిచికారి చేయాలి తోటను ఆరోగ్యంగా కాపాడాలి ఈ తోట సంవత్సరం వరకు పంట పండుతుంది చోటనే రక్షించుకుంటే మంచి లాభంగా ఆర్థికంగా బాగుంటుందని చెప్పి మందులు రాయడం జరిగింది కూరగాయల సాగుకు శాసనపల్లి భూములు చాలా అనుకూలంగా ఉన్నవి వేసవికాలంలో మంచి దిగుబడినిచ్చే రకాలు మొక్కలు ఎన్నుకొని నాటుకోవాలి అధిక దిగుబడి నిచ్చే పంటలు పండించి ఆర్థికంగా బాగుండాలని కోరుతున్నాం ప్రతి కుటుంబానికి రోజు ఆర్థికంగా లాభం రావాలంటే కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి మండల భారతీయ కిసాన్ సంగం అధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలపడం జరిగింది ఈరోజు కోటకొండ లింగప్ప కూరగాయల పొలము సందర్శించడం జరిగింది జాజాపురం రైతు సంఘం నాయకుడు లక్ష్మీకాంత్ ఇట్టి విషయాన్ని తెలపడం జరిగినది

సూర్య
www.suryaa.com
గురువారం
12 మార్చి 2026

## అద్వానంగా రోడ్లు... మరమతులకు నోచుకోని దుస్థితి..



**సూర్య ఉండవెల్లిన్యూస్ :** అల్లంపూర్ నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి అద్వానంగా మారింది. రాకపోకలకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రయాణించే పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు పేర్కొన్నారు. జాతీయ రహదారి నుంచి ఉండవెల్లికి సుమారు రెండు కిలోమీటర్ల రోడ్డు పరిస్థితి గుంతల. గుంతల గా మారి ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఉండవెల్లి రోడ్డు మాత్రం పూర్తిగా దెబ్బ తినడంతో ఎదురుగా వచ్చే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బైరాపురం రోడ్డు కూడా దెబ్బ తగిలింది. బూడిదపాడు నుంచి లింగన్నవాయికి వెళ్లే రోడ్డు గుంతలు గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు రాత్రి వేళలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ దుర్భరమైన పరిస్థితులు నిత్యం వాహన దారిలో ఎదుర్కొంటున్నారు. ఎండాకాలమే ఇంత దారుణంగా ఉంటే వర్షం వస్తే మాత్రం రోడ్డు పరిస్థితి ప్రమాదాలకు నిలయంగా మారుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదనిమర్శలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పనులు వెంటనే చేపట్టి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
### బీట్ ఆఫీసర్ ఎండి ఖాదర్ పాష



**లింగాల, సూర్య న్యూస్ :** అడవులను పరిరక్షించడంతో పాటు వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీట్ ఆఫీసర్ ఖాదర్ పాషా అన్నారు. బుధవారం లింగాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అపోలో ఫార్మసీ ప్రతినిధులు, అటవీ శాఖ అధికారుల సంయుక్తంగా వన్య ప్రాణుల సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న వన్యప్రాణుల రక్షణకు ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రాముఖ్యత, జంతువులను రక్షించాల్సిన అవసరం అలాగే అడవులను పరిరక్షించాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థునులకు వివరించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థుల్లో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అడవులు మనకు ఆక్సిజన్, వర్షాలు, ఔషధ వనరులు మరియు పర్యావరణ సమతుల్యతను అందిస్తాయని అన్నారు. వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు కీలకమని తెలిపారు. వన్యప్రాణులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అక్రమ వేటను నిరోధించడం, అడవులను సంరక్షించడం, ప్రకృతిని ప్రేమించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎస్ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి రు. 70 వేలు ఆర్థిక సాయం అందజేత



**లింగాల:** అనారోగ్యంతో బాధపడుతున్న బాల్య మిత్రున్ని చూసి చలించిపోయిన స్నేహితులు అతన్ని ఆదుకుంటూ 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచిన సంఘటన లింగాలలో బుధవారం జరిగింది. మండల కేంద్రమైన లింగాలకు చెందిన ఎంఏ ఖాలీద్ ఇంటికి పెద్ద దిక్కై బోర్వెల్, మోటర్ మెకానిక్ తదితర పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటు జీవనం సాగిస్తు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఖాలీద్ ను కుటుంబసభ్యులు హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. మిత్రుని కుటుంబ ఆర్థిక ఇబ్బందులను దూరం చేసి ఆదుకోవాలని బాల్యమిత్రులు పూనుకున్నారు. 1990-91 విద్యా సంవత్సరం 10వ తరగతి మిత్రులు 70వేల రూపాయలు సేకరించి ఖాలీద్ కు అందజేశారు. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఖాలీద్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు. స్నేహితుడు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎటువంటి ఆందోళన చెందవద్దని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలిగిన తాము అండగా నిలిచి ఆదుకుంటామని భరోసా కల్పించారు. పేదరికంతో మగ్గుతున్న స్నేహితుని కుటుంబానికి ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచిన బాల్య మిత్రులు అందరికీ ప్రేరణగా నిలిచారని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నసీర్ ఖాన్, మాలిక్, శంకర్ నాయక్, అగ్గి స్వామి, గుంజి రమేష్, కృష్ణాచారి, ఇల్లెందుల శ్రీనివాసులు, దేవేందర్, అంగన్వాడీ టీచర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజికసేవలో నిమగ్నమైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ గొల్లరమేష్



**పదర. సూర్య న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్. అప్పిల్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్ గొల్ల రమేష్ తన విధి నిర్వహణతో పాటు సామాజిక సేవలో నిమగ్నమైనా రు. ముఖ్యంగా నల్లమల లోతట్టు ప్రాంతంలోని పదర మండల పరిధిలోని ఉడిమిళ్ళ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్. వాటర్ బాటిల్స్. పంపిణీ చేశారు. దీంతో పాఠశాలలో ఉన్న 120 మంది విద్యార్థుల అభినందనలు పొందారు. మంగళవారం నాడు పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పదివేల రూపాయల వ్యయంతో స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు.. దీంతోపాటు నాటక ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు 12 వేల రూపాయలను నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధనలో భాగంగా నాకు వస్తున్న వేతనంలో ఐదు శాతం ఆదివాసి చెంచు గిరిజన. ఎరుకల. బంజారా. ఎస్సీ తదితర విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం నిరంతరం . సామాజిక సేవ కార్యక్రమాలకు ఉపయోగిస్తానని ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గ డదాసు వెంకటేష్ ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సలహాలు సూచనలు విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గడదాసు కృష్ణయ్య. మాజీ మండల విద్యాధికారి దేవదానం. సమన్వయకర్త వెనుపోతుల వెంకటేష్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ. పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు, శివ.. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను తరిమేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

**- ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ పి రాములు , - ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నినాదాలు...వట్టెం గ్రామంలో అవగాహన ర్యాలీ**



**బిజినాపల్లి సూర్య న్యూస్ :** డ్రగ్స్‌ను తరిమేద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎన్ఎస్ఎస్ చైర్మన్ పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వట్టెం గ్రామంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు డ్రగ్స్ వినియోగం మరియు పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్వయంప్రతిపత్తి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత ఐదు రోజులుగా వట్టెం గ్రామంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పిస్తున్నారు. శిబిరం ఆరవ రోజు భాగంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు సందేశాన్ని చేరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మత్తు కోసం బ్రతకకు లక్ష్యం కోసం బ్రతుకు, డ్రగ్స్‌ను తరిమేద్దాం యువతను కాపాడుదాం, మత్తులో జగత్తు జీవితమే చిత్తు, కల్లు సారావద్దు - మీ పిల్లలే ముద్దు, ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు, ప్లాస్టిక్ రహిత ప్రపంచం భావితరాలకు బహుమానం, ప్రతి చుక్క విలువైనది నీటిని వృథా చేయకండి, నీటిని ఆదా చేద్దాం భూగర్భ జలాలను కాపాడుదాం వంటి నినాదాలతో గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు, గ్రామ సర్పంచ్ పి. జ్యోతి శంకర్, ఉపసర్పంచ్ వి. వినీత్ గౌడ్ లు మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. నాగరాజు మరియు శివ దొడ్ల మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మనోజ్ కుమార్, యాదగిరి, వట్టెం గ్రామ వార్డు మెంబర్లు, యువకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ , - ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు విధానాన్ని అమలు చేయాలి**

**- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పెంచాలి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వారికి పోలీసులంటే భరోసా భద్రత కలిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ తెలిపారు. బుధవారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రికార్డులు, నమోదు అవుతున్న కేసుల వివరాలు పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయిన వెంటనే బాధితులకు రిసిప్ట్ మరియు ఎఫ్ ఐ ఆర్ కాపీ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్-100 కాల్స్‌కు బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచుతూ గ్రామాలను తరచూ సందర్శించాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, పి డి ఎస్ బియ్యం, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. పోలీస్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో నారాయణపేట రూరల్ ఎస్ఐ రాముడు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వర్క్కూరు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వర్క్కూరు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఐసీ మహేశ్వర్ రెడ్డి, బ్యాంకు అధికారులు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా అందిస్తున్న జనరల్ పాలసీలను ఖాతాదారులు అందరూ తీసుకోవాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, బ్యాంకు నుంచి ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని సలహాలు సూచనలు పేర్కొన్నారు. చిన్నపిల్లల చేతికి మొబైల్ ఫోన్ ఇవ్వకూడదని, అనుమానాస్పదమైన లింకులు వస్తే వాటిని ఓపెన్ చేయకూడదన్నారు. అలా ఓపెన్ చేస్తే ఖాతాల్లో ఉన్న డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా బ్యాంకు ద్వారా అందిస్తున్న పీఎంజెజెబీవై, పీఎంఎస్బివై ఇతర బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఖాతాదారు ఈ పాలసీలను బ్యాంక్ మిత్ర వద్ద లేదా తమ హోమ్ బ్రాంచ్‌లో తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. కళాజాత బృందం మ్యాజిక్ ప్రదర్శన ద్వారా గ్రామ ప్రజలకు మోసగాళ్ల నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఈ కైవైసీ ప్రక్రియను ఖాతాదారులు అందరూ త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎఫ్ఓ బృందం, బ్యాంకు అధికారులు కలిసి పసుల శాంతమ్మ (వై/అఫ్ పసుల చంద్రప్ప) కి బీమా క్లెయిమ్ కింద ? 2,రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. లక్ష్మప్ప, ఉప సర్పంచ్ బన్నమ్మ, రవీందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కే. అంజప్ప, బ్యాంక్ మిత్ర జి. కృష్ణ, తాయప్ప, కేశవరెడ్డి, రామచంద్రారెడ్డి, పతికిష్టయ్య, అనిల్ కుమార్ రెడ్డి, ఉషనోళ్ల వెంకటప్ప , గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ స్కిల్ డెవలప్మెంట్ కు నల్లమల బిడ్డల ఎంపిక.



**అచ్చంపేట సూర్య.న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామానికి చెందిన ఏ.సాయిబాబు సార్లపల్లి గ్రామానికి చెందిన సంబు సంతోష్, గ్రీమ్స్ స్కిల్ డెవలప్మెంట్ ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్లో పన్నా వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అటవీ పర్యావరణ, వాతావరణం, భారత మంత్రిత్వ శాఖ 40 రోజులపాటు బయోడైవర్సిటీ, ఏకో టూరిజం, పర్యావరణం పరిరక్షణ, గ్రామాల పునరావాసం మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ డి ఎఫ్ ఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్రాబాద్ తాసిల్దారుగా నేనావత్ రాములు.



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ తాసిల్దారు గా నేనావత్ రాములు బుధవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. అమ్రాబాద్ తాసిల్దారుగా ఉన్న శైలేంద్ర కుమార్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై జిహెచ్ఎంసి హైదరాబాద్ కు వెళ్లారు అమ్రాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న నేనావత్ రాములు అమ్రాబాద్ తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు.

## స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించారు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని స్మశాన వాటికలో అంత్యక్రియలకు ఇబ్బంది కలగకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్లో కమిషనర్తో కాటికాపర్లతో సమావేశం నిర్వహించారు. స్మశాన వాటికలో త్రాగునీరు, ప్రహరీ గోడ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాలు ముఖ్యగానే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**కోడేరు, సూర్యన్యూస్ :** మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై వ్యవహరించారు. కార్యక్రమం లో భాగంగా సి ఎస్ అవంతిక, కలెక్టర్ టీన, డీఈవో హబ్సా తబస్సుం, ఎంఈఓ ఆద్య, ప్రిన్సిపాల్ బిందు ,వైస్ ప్రిన్సిపాల్ అమృత ,విద్యార్థి ఉపాధ్యాయులు, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి రఫీ పాఠశాల యాజమాన్యం పోడేండ్ల సురేష్ ,మనపాడు నాగరాజు బి.రామకృష్ణ మరియు ఉపాధ్యాయునిలు భార్గవి, శిరీష, శివమ్మ, స్వప్న, మెహరాజ్, రాహిన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి నీ పరామర్శించిన మాజీ ఎంపీపీ



**కోడేరు, సూర్యన్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి గడ్డం నరసింహ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు గడ్డం నరసింహ ను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. వారి వెంట కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పసుపుల మల్లయ్య, ముత్తిరెడ్డి పల్లి సర్పంచ్ నిరంజన్ గౌడ్, వెంకటస్వామి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఖిల్లా గణపురం సూర్య న్యూస్:** విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యను బోధించినట్లు ఖిల్లా గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరీద్ బుధవారం తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా చైత్ర, కలెక్టర్గా హరిప్రియ, డిఈఓగా అసగర్ ఎంఈఓగా అసిఫ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా విజయ్ ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ ప్రతిభను చాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సంధ్యారాణి, నళిని, శైలజ, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



**రేవల్లి సూర్యన్యూస్:** రేవల్లి మండలకేంద్రంలో బుధవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువుల కు గాలికుంటు వ్యాధి నివారణ(ఎఫ్ఎండి) టీకాల కార్యక్రమం నిర్వహించబడింది. రేవల్లి గ్రామ సర్పంచ్ టప్ప రాజయ్య, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు.పశువుల కు గాలికుంటూ వ్యాధి సోకాకుండా ఈ టీకాలు ఇవ్వడం జరిగింది. బుధవారం పశువైద్యశాల దగ్గర గ్రామానికి చెందిన 45 నల్లని పశువులకు , 40 తెల్లని పశువులకు కలిపి మొత్తం 85 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగినది అని వనపర్తి జిల్లా పశువైద్య అధికారి (డివిఏహెచ్ఓ) డాక్టర్ కె. వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల నాయకుడు సత్యశీల రెడ్డి,మాజీ సింగల్ విండో చెర్మన్ రఘు యాదవ్, స్థానిక నాయకులు పర్వతులు, ,రాములు,శ్రీనివాస్గా,చిన్న రెడ్డి, సుల్తాన్ అలీ , అలాగే మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ డెయిరీ రైతులు పాల్గొన్నారు.

## బాసు హనుమంతు నాయుడు, బీఎస్.కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు




**గద్వాల సూర్య న్యూస్:** బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు మున్సిపాలిటీ కౌన్సిలర్ల మొదటి కౌన్సిలింగ్ సమావేశం సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడుని, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు పలు అంశాలపై వారు దిశా నిర్దేశం చేశారు. గద్వాల పట్టణ మరియు వార్డు సమస్యలపై కౌన్సిలింగ్ సమావేశంలో గళం విప్పాలని, ప్రజల సమస్యలపై ప్రజల తరపున అధికార పార్టీని నిలదీయాలని కౌన్సిలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ కళాశాలలో ఇఫ్తార్ విందు



**గద్వాల సూర్య న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. మంగళవారం రాత్రి గద్వాల పట్టణంలోని ముస్లిం మైనారిటీ కళాశాలలో ముస్లిం సోదరులతో పాటు సిబ్బందికి ఇఫ్తార్ విందును ఇచ్చారు. ముస్లిం మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కళాశాల పాఠశాల విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల కు మంచి భవిష్యత్తును ఇవ్వాలని అల్లాను ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు అతికూర్ రెహమాన్, జలీల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి పల్లి చిన్నారికి 60వెలు ఆర్థిక సహాయం అందజేసిన దాతలు



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని చెన్న రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓ చిన్నారి తలసేమియా తో బాధపడుతూ ఆమె వైద్యానికి మద్దూరు కౌన్సిలర్ బంగారు గోవిందు ,తనవంతు 30 వెలు ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హన్మిరెడ్డి తనవంతు 30 వెలు ఆర్థిక సహాయం చిన్నారి తల్లిదండ్రులకు అందించారు.

## కౌన్సిలర్ రామలింగేశ్వర కాంల్లేకి స్వకులశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**గద్వాల సూర్య న్యూస్:** గద్వాల మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నికైన స్వకులశాలి సమాజం రాష్ట్ర అధ్యక్షులు తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ రామలింగేశ్వర కాంల్లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆదోని పట్టణ స్వకులశాలి సంఘం వారి ఆధ్వర్యంలో గద్వాల పద్మవతి ఈవెంట్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రామలింగేశ్వర కాంమ్లె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా స్వకులశాలి సమాజం వారు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అందరం కూడా రాజకీయ ఎదుగుదల వైపు నడవాలని భవిష్యత్తులో స్వకులశాలి సమాజం రాజకీయంగా ముందుకెళ్లడానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని అదే విధంగా ఎక్కడైనా సరే మన చేనేత సామాజిక వర్గం వారు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ బుధవారం ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి నాకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఆదోని పట్టణ స్వకులశాలి సంఘం వారికి మహిళా సంఘం వారికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## స్నేక్ క్యాచర్ సుమన్ సేవలు అభినందనీయం



**అచ్చంపేట,సూర్య టౌన్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో మధురానగర్ కాలనీలో ఒక ఇంట్లోకి నాగుపాము రావడం గమనించిన వారు వెంటనే స్నేక్ స్నాచర్ సుమన్కి సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకొని ఆపామును పట్టుకున్నాడు. ఆయన మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తునానని అదేవిధంగా పాములనుండి ప్రజలకు ప్రాణహాని కలగకుండా అటు పాములను కాపాడే విధంగా స్నేక్ రేస్కు చేస్తున్నానని అన్నాడు.ఎవరైౖ ఎక్కడైనా మీ ఇంటి పరిసరాల్లో కానీ ఇంట్లో కానీ పాము కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆ పామును అడవిలోకి వదిలారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం విజయ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడేలా ఎదగాలని ఉన్న ఊరును తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఎన్నటికీ మరువరాదని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్న పద్మ, వీరమని షబానా సునీత ప్రవీణ, లక్ష్మి, మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిజలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి: మున్సిపల్ చైర్మన్‌కు కౌన్సిలర్ జ్యోతి వినతి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో తక్షణమే అగ్నిమాపక కేంద్రాన్ని (ఫైర్ స్టేషన్) ఏర్పాటు చేయాలని 4వ వార్డు కౌన్సిలర్ జ్యోతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, మరియు కమిషనర్ సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు. అయిజ-గద్వాల్ రోడ్డులోని సర్వే నంబర్ 65లో ఉన్న సీలింగ్ భూమిని ఫైర్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించాలని ఆమె కోరారు. గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన 7 ఎకరాల సీలింగ్ భూమిని కొంతమంది కబ్జా చేశారని, మిగిలిన భూమిని రియల్ ఎస్టేట్ దళారులు ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమిపై ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మున్సిపాలిటీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడి ప్రజావసరాల కోసం వినియోగించాలని ఈ సందర్భంగా జ్యోతి డిమాండ్ చేశారు.

## నేడు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ఒక రోజు శిక్షణ : జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషాషేక్



**గద్వాల సూర్యన్యూస్:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్‌లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) గద్వాలలోని బీరెల్లి రహదారిలో ఉన్న బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొ న్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్ట ర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల సర్పంచులు, 4 మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవా లని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు: బింగిదొడ్డి పాఠశాలలో వీడ్కోలు వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని బింగిదొడ్డి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ' కార్యక్రమం సందడిగా సాగింది. పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము ఎంచుకున్న సబ్జెక్టులపై ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తమ బోధనా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన వీడ్కోలు సభలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర దాస్, బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కురువ పరుశురాముడు, బలరాం, నరసింహులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి.

**ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలి. - జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.**





కల్వకుర్తి సూర్య న్యూస్ : రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ప్రజలకు అందించే త్రాగునీరు సురక్షితంగా అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు. నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తాహసిల్దార్ ఇబ్రహీం, వివిధ శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహణ




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** విద్యార్థుల్లో అంతర్జాతీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ప్రపంచ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు. వాతావరణ మార్పు పర్యావరణ పరిరక్షణ, వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ రాజనీతిలో ఉపయోగించే చర్చా విధానాలు మరియు నిర్ణయ ప్రక్రియల గురించి విలువైన అనుభవాన్ని పొందారని తెలిపారు . జిల్లా విద్యాధికారి శ్రీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి నాయకులుగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటుగా ప్రపంచ సమస్యల పైన పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలియజేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో జీసీడీఓ అస్రా ఖాద్రి,సాంఘిక శాస్త్ర పోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరతంగపాణిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ విష్ణువర్ధన్ గౌడ్, పాండురంగ, బాలవర్ధన్ రెడ్డి, వెంకటయ్య జుర్రు నారాయణ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు విషయమై కూడా పోలీస్ అధికారులతో సమీక్షించి తగిన పోలీస్ సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సరిగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇంచార్జి డి.పి.ఓ, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపారవృద్ధిని సాధించాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మహిళలు ఆకర్షణీయమైన ఉత్పత్తులను రూపొందించి వ్యాపారవృద్ధి ని సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. కల్వకుర్తి పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నిర్వహణ అమలుపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో ఆరా తీశారు. మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వేస్ట్ మెటీరియల్‌ను వినియోగించి తయారు చేసిన వివిధ రకాల ఆకర్షణీయమైన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు వ్యర్థ పదార్థాలను వినూత్నంగా ఉపయోగించి తయారు చేసిన అలంకరణ వస్తువులు, గృహ వినియోగ వస్తువులు మరియు హస్తకళా ఉత్పత్తులను కలెక్టర్‌కు మహిళలు వివరించారు. ముఖ్యంగా పాత టైర్లను వినియోగించి ఆకర్షణీయమైన పూల కుండీలు తయారు చేయడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రంగురంగులుగా అలంకరించి రూపొందించిన ఈ పూల కుండీలు పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి పరిసరాలను అందంగా తీర్చిదిద్దే విధంగా ఉన్నాయని కలెక్టర్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల సృజనాత్మకతతో తయారైన ఈ వస్తువులను పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్ మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. వ్యర్థ పదార్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు మహిళల స్వయం ఉపాధికి దోహదపడటమే కాకుండా సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంచడానికి కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వినియోగించి ఇలాంటి సృజనాత్మక ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, ఏఈ షబ్బీర్ అహ్మద్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి ఒకరోజు జైలు..



**వెల్దండ సూర్య న్యూస్ :** పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ముందు శ్రీశైలం. హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా. ఆమనగలు .మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన. దుడ్డు రమేష్. మద్యం సేవించి వాహనం నడుపుతుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో. బుధవారం. కల్వకుర్తి కోర్టులో హాజరుపరచడంతో ఆ వ్యక్తికి కల్వకుర్తి జడ్జి. జాడ కావ్య. అతనికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష. మరియు. వెయ్యి రూపాయల. జరిమానా విధించారని స్థానిక ఎస్సై. కురుమూర్తి తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు భగవాన్ మృతి తీరని లోటు

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, సూర్య న్యూస్ :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు భగవాన్ జి సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి వ్యక్తిగతంగా తనకు ఎంతో లోటు అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ లింగాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భగవాన్ జీ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బుధవారం లింగాలలోని ఆయన స్వగృహం వద్ద భగవాన్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళల్లో అండగా ఉంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో నమ్మకంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహపరుస్తూ లింగాల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చురుకైన పాత్ర పోషిస్తూ కృషి చేశారని అన్నారు. అన్ని వేళలు తనకు అండగా నిలిచారని, ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువరానివని అన్నారు. అయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, వార్డు సభ్యులు స్రరం రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహిళలకు సత్కారం




**ఆత్మకూరు/సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడినవి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శనాగమణి, వైస్ చైర్మన్ శ్రీ ఎం. శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి గారు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి విశేష విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజ పురోగతికి ఎంతో అవసరమని, మహిళల కృషి ప్రతి రంగంలోనూ కనిపిస్తుందని అన్నారు.మున్సిపల్ కమిషనర్ శ్రీచికినే శశిధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లను, మహిళా వార్డు ఆఫీసర్లను, మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి



**మద్దూరు సూర్యన్యూస్:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరవ రోజు బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులతో పాటు విద్యార్థిని,విద్యార్థులు కళాశాల ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు.

## లక్ష్యంతో చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: భూంపూర్ జీహెచ్ఎం వకుళమాలిక



**ఐజ సూర్య న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ప్రణాళికతో చదివి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని భూంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. వకుళమాలిక పిలుపునిచ్చారు. బుధవారం పాఠశాల ఆవరణలో 2024-2025 విద్యాసంవత్సరం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఆమె అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించిన అంశాలను పునశ్చరణ చేసుకుంటూ పరీక్షల్లో ప్రతిభ చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. భీమేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, ఉమాదేవి, రాజగోపాల్ రెడ్డి, నరేష్ గౌడ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి: ఎంఈఓ రాములు దయాల్



**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు దయాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని పులికల్ మరియు రాజాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసిన ఆయన, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సంకాపురం రాముడు



**ఐజ సూర్య న్యూస్ :** జోగుళాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ రిజ్వాన్ భాషా షేక్ ని బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మర్యాదపూర్వకంగా కలిశారు. అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఏ. సంపత్ కుమార్ వారి ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండలంలోని గ్రామాలలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం సిద్దోటం, దయాపంతులపల్లి, నవాబుపేట, రామ్ సింగ్ తాండ, కిషన్ గూడ, కొండాపూర్, హాజీలాపూర్, మల్లారెడ్డిపల్లి, లోకిరేవు, బట్టోనిపల్లి తాండ, ఇప్పటూరు, లింగంపల్లి, గ్రామాలలోని ఓహెచ్ఎస్ఆర్ (నీటి నిల్వ ట్యాంక్)లను మరమ్మత్తులు, శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపిఓ భద్రూనాయక్,సర్పంచులు గీతా రాణి, తోటరాములు, రాఘవేందర్, రవికిరణ్, కమలమ్మకుమార్, మల్లేష్ గౌడ్, అనసూయ యాదయ్య, యాదగిరి, లక్ష్మమ్మ, లచ్చి, స్వాతి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ





**కృష్ణ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు పిఆర్టియు టీఎస్ కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు. బుధవారం పది విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ , పిఆర్టియుటీఎస్ మండల అధ్యక్షులు ఢీ.శఖర్ చేతుల మీదుగా 67 మంది పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి, పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ పిఆర్టియుటీఎస్ సంఘం అటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, సంక్షేమంతో పాటు ఇటు విద్యార్థుల విద్యా అవసరమైన వసతులు కల్పించి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పది విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనలకు, మానసిక ఒత్తిడిలకు గురికావద్దన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించి పదిలో ఉత్తీర్ణత సాధించాలని పలు సూచనలు సలహాలు సూచించారు. పరీక్షలు రాయబోయే టెన్త్ విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేసిన పి ఆర్ టి యు టి ఎస్ సంఘానికి పాఠశాల బృందం, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు దండు శేఖర్,ప్రధాన కార్యదర్శి యం ఆర్. అజయ్,జిల్లా కార్యదర్శి పి. రాఘవేంద్ర,అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి వి. రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జి నాగరాజు,రంగారావు,టి రేణుక, రేణుక దేవి, అర్చన, లక్ష్మి, గోపాల్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట నియోజకవర్గం లో రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తోఫా విడుదల చేసిందని ముస్లిం మైనార్టీ సోదరులకు ఎమ్మెల్యే కార్యాలయంలో తెలియజేశారు నారాయణపేట డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ, ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల చొప్పున 4 లక్షల రూపాయలు, అలాగే తోఫా వెయ్యి జతల విడుదల చేయడం జరిగిందని అన్నారు, ప్రభుత్వం పంపించిన తోప ప్రతి ఒక్క నిరుపేదలకు అందేటట్టు చూడాలని ముస్లిం మైనార్టీ సోదరులకు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని ముస్లిం సోదరులకు అందేటట్టు చూస్తుందని అన్నారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, కౌన్సిలర్లు , మహమ్మద్ తాకి చాంద్, తాకి చాంద్ పీర్, మల్లేష్, రవి,రాజేష్ ఘూట్,మధుసూదన్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి,ముస్లింమైనార్టీ వివిధ మండలాల అధ్యక్షులు,మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి. ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను త్రైమాసిక తనిఖీ లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఈ.ఓ ,రాష్ట్ర ఈ.వి.యం.నోడల్ ఆఫీసర్ బి.హరి సింగ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్,ఎన్నికల డి.టి.జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిదులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతకులను గుర్తించి కఠినంగా శిక్షించాలి.
### టిపిసిసి లీగల్ కన్వీనర్ తూర్పు రాఘవేందర్ రెడ్డి



**కోయిలకొండ సూర్య న్యూస్ :** మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన శివకుమార్ హత్య వెనుక ఉన్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని టి పి సీసీ లీగల్ కన్వీనర్ తూర్పు రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. గార్లపాడు గ్రామానికి చెందిన శివకుమార్ ను గుర్తుతెలియని వ్యక్తులు అడవి వెంకటాపూర్ స్టేజి పక్కన ఉన్న ఆలయం వెనకాల శివకుమార్ దారుణంగా అత్యకు గురి కావడం జరిగిందని . హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని నారాయణపేట ఎమ్మెల్యే పర్మిక రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆంజనేయులు .దస్తగిరి మల్లికార్జున్ గౌడ్. నారాయణ,ప్రభాకర్ .మధు. రమేష్. ము బిన్. జహీర్. పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో పారిశుధ్య సేవలను ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పబ్లిక్ టాయిలెట్ ల ను సందర్శించి టాయిలెట్ నిర్వహణ పై సిబ్బంది కి సూచనలు చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లో పరిశుభ్రత కార్యక్రమం లో పాల్గొన్న మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ తర్వాత నగరపాలక సంస్థ డివిజన్ 20,21 లలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలను నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ లు పాల్గొన్నారు. డివిజన్ 11 లో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ట్రీస్ ఫర్ ఉమెన్స ప్రోగ్రాం లో భాగంగా మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,కమిషనర్ రామానుజుల రెడ్డిలు మొక్కలు నాటడం నాటారు. తర్వాత కమిషనర్ రామానుజుల రెడ్డి, ఫుడ్ సెక్యూరిటీ సేఫ్టీ ఆఫీసర్ తోని కలిసి హోటల్స్ , రెస్టారెంట్ లు తనిఖీ చేశారు.అట్టి తనిఖీ లో భాగంగా హోటల్స్ లో కిచెన్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని సూచించడం జరిగింది. కార్పొరేటర్స్, కళాశాల విద్యార్థులు, ఆఫీస్ సిబ్బంది, ఎన్ సి సి విద్యార్థులు , సీనియర్ సిటిజెన్, ప్రజలు పాల్గొన్నారు.

## పాత పాలమూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పాలమూరు సూర్య న్యూస్:** పాతపాలమూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. 22 మంది విద్యార్థులు టీచర్లు, డీఈవో,ఎంఈఓ, కలెక్టర్, విద్యా శాఖ మంత్రి, ప్రధానోపాధ్యాయులుగా తమ పాత్రను పోషించి ఆకట్టుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలను బోధించగా మరి కొంతమంది విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి పర్యవేక్షిస్తూ, పాఠాలు బోధించే తీరును, పరిపాలనను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పలత భాగస్వాములైన విద్యార్థులందరిని అభినందించి జ్ఞాపికలను బహుకరించారు. క్రమశిక్షణతో మెలుగుతూ, భావి పౌరులుగా తమ బాధ్యతలను నెరవేర్చాలని, ఉన్నత పౌరులుగా జీవించడానికి కావలసిన అన్ని సామర్థ్యాలను పాఠశాల నుంచే నేర్చుకోవాలని,వాటిని తమ జీవితంలో తూచా తప్పకుండా పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నైతిక ప్రవర్తన కలిగిన పౌరులు పాఠశాల దశనుంచే తీర్చేదిద్దబడతారని,దానికి విద్య ప్రధాన మార్గంగా ఉంటుందన్నారు. సమాజంలోని పెడ ధోరణులు,చెడు అలవాట్లకు విద్యార్థులందరూదూరంగా ఉండాలన్నారు. మంచి లక్షణాలను, ప్రవర్తనను, ఉన్నతమైన మేధస్సును పొందే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ కుమార్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాత్రికుల కోసం అందుబాటులోకి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు
### - రైల్వే టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఏప్రిల్ 28 వ తేదీ నుండి జూన్ 12వ తేదీ లలో 4 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు రైల్వే ఐఆర్సిటిసి - టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ వివరాలు: అయోధ్య-కాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర (రాజ్గదీ+56): పూరి కోణార్క్-బైద్యనాథ్ ధామ్ - వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర ఏప్రిల్ 28వ తేదీన ప్రారంభమై మే 7 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/-3 ఏసీ ధర 26,100/- 2 ఏసీ ధర 34,100/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది. హరిద్వార్-మాతా వైష్ణోదేవి- రిషికేష్-యాత్ర: (రాజ్గదీ+57): మధుర-బృందావనం-మాతా వైష్ణోదేవి-హరిద్వార్- రిషికేశ్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500/- 3 ఏసీ ధర 25,700/- 2 ఏసీ ధర 33,400/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై భువనగిరి, జనగాం, కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల్ , బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్ష, వార్తా ఢ నాగ్పూర్ మీదుగా వెళ్తుంది. అరుణాచలం - చిదంబరంతో దివ్య దక్షిణ యాత్ర : (రాజ్గదీ+58): తిరువణ్ణామలై ళిఅరుణాచలంరి - రామేశ్వరం - మధురై - కన్యాకుమారి - త్రిచి - తంజావూరు - చిదంబరం. ఈ యాత్ర మే 24 వ తేదీన ప్రారంభమై మే 31 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,500/-, 3 ఏసీ ధర 21,700/- , 2 ఏసీ ధర 27,900/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది. బైద్యనాథ్ ధామ్‌తో అయోధ్య కాశీ పుణ్య క్షేత్ర యాత్ర - యమునా నది పుష్కరాలు ప్రత్యేకం : (రాజ్గదీ+59): పూరి - కోణార్క్ - బైద్యనాథ్ ధామ్ - వారణాసి - అయోధ్య - ప్రయాగరాజ్. ఈ యాత్ర జూన్ 03 వ తేదీన ప్రారంభమై జూన్ 12 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/-, 3 ఏసీ ధర 26,100/- , 2 ఏసీ ధర 34,100/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు : రైలు, బస్సు, హటరీటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్ర భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030733, 9281030734, 9281030744, 9281030759 లకు సంప్రదించాలని. మరిన్ని వివరాలకు షషష.ఱతీష్‌షిశీబతీఱంఎ.ఱశీఎ వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు. వేసవికాలం ప్రత్యేక హైదరాబాద్ నుంచి దేశీయ విమాన ప్యాకేజీలు: కాశ్మీర్: 5 రాత్రులు/6రోజులు (ఏప్రిల్:3,10,14,23) టికెట్టు ధర: = 42,590/-, కాశి - అయోధ్య: 6 రాత్రులు/7రోజులు (ఏప్రిల్:02) టికెట్టు ధర: = 35,550/-, గుజరాత్: 7 రాత్రులు/8రోజులు (ఏప్రిల్:03) టికెట్టు ధర: = 35,600 /-, కర్ణాటక: 5 రాత్రులు/6రోజులు (ఏప్రిల్:11) టికెట్టు ధర: = 34,900 /-, హరిద్వార్ - రుషికేశ్: 5 రాత్రులు/6రోజులు (ఏప్రిల్:18) టికెట్టు ధర: = 36,000 /-, చార్ ధామ్: 10 రాత్రులు/11రోజులు (మే:18) టికెట్టు ధర: = 74,430/-, లడఖ్: 6 రాత్రులు/7రోజులు (టూర్ డేట్: మే:10) టికెట్టు ధర: = 61,880 /-, అండమాన్: 5 రాత్రులు/6రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:21) టికెట్టు ధర: = 46,950 /-, భారత్ గౌరవ్ మరియు దేశీయ విమాన ప్యాకేజీపై ౹ుజ వర్తిస్తుంది. హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమాన ప్యాకేజీలు: నేపాల్: 6 రాత్రులు/7రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:16) టికెట్టు ధర: = 55,700/-, థాయిలాండ్: 4 రాత్రులు/5 రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:24) టికెట్టు ధర = 53,800/-, శ్రీలంక: 5రాత్రులు/6రోజులు (టూర్ డేట్: మే:14) టికెట్టు ధర: = 62,750/-, యూరోప్: 13రాత్రులు/14రోజులు (టూర్ డేట్: మే:24) టికెట్టు ధర: = 4,41,650/-.

## డిల్లీలో జరిగిన ఘటనకు నిరసనగా క్రొవ్వత్తుల ర్యాలీ



**అచ్చంపేట, సూర్య టౌన్ న్యూస్:** హోళీ పండగ సందర్భంగా ఢీల్లీలోని ఉత్తశీనగర్లో జరిగిన చిన్న సంఘటనకు కటిక్ సమాజ్ కు సంబంధించిన 26 ఏండ్ల దళిత యువకుడు తరుణ్ కుమారును కొట్టి చంపడాన్ని నిరసిస్తూ అచ్చంపేట ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఛత్రపతి నగర్ నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆలిండియా కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ మాట్లాడుతూ ఓ దళిత యువకుడు అన్యం పుణ్యం ఎరుగని అమయకుడిని దారుణంగా కొట్టి చంపడం అమానుషమని అన్నారు. ఒకరి సాంప్రదాయాన్ని ఒకరు గౌరవించుకోవాల్సిన అవసరం గుర్తెరుగకుండా ఇలా దాడి చేసి చంపడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.శివసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సంఘటన కోట్లాదిమంది హృదయాలను కలచివేసిందన్నారు.ఓ చిన్నారి పాప కాస్త రంగు చల్లిందని ఆరోపిస్తూ ఆ కుటుంబంపై కర్కశంగా దాడి చేసి తరుణ్ అనే హిందూ యువకుడిని కొట్టి చంపడం రాక్షసత్వానికి మచ్చుతునక అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులపై చాలా రకాల దాడులు జరుగుతున్నాయని శివాజీ అన్నారు. దళిత జాతికి చెందిన యువకుడు తరుణ్ ను ఇలా చంపడం సభ్య సమాజం తలదించుకున్నదని పేర్కొన్నారు. దళిత జాతికి చెందిన యువకుడిని ఇంత ఘోరంగా కొట్టిచంపినా ప్రజా సంఘాలు నోరు మెదపడం లేదని శివాజీ ఆవేదన వెలిబుచ్చారు. ఆ దుర్మార్గులపై కఠినమైన చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు , దళితులకు రక్షణ కల్పించాలని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా కటిక సంఘం అధ్యక్షుడు లింగకారి బాలాజీ , పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మండికారి లక్ష్మణ్ జీ , లింగకారి ఖాజాజీ , జంగీర్ జీ , మల్లాజి , శివాజీ , శంకర్ జీ , రామోజీ ,మణి ,గణేష్ , పండు , లు పాల్గొన్నారు.

## గాయకుడు మీసాల రామన్న ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ సునీత రెడ్డి.

### - విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి : ఎస్పీ సునీత రెడ్డి.
### - ఎస్పీ సునీత రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మీసాల రామన్న, గంధం నాగరాజ్



**వీపనగండ్ల సూర్య న్యూస్ :** నేటి సమాజంలో మహిళలను చైతన్య పరుస్తూ, వారికి అవగాహన కల్పించడం కోసం కళాకారుల పాత్ర కూడా ఎంతో అవసరమని, వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, తెలంగాణ ఉద్యమ గాయకులు మీసాల రామన్న, గంధం నాగరాజ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మహిళలపై, డ్రగ్స్ పై, ఉన్నత విద్యపై, బాల కార్మికుల నిర్మూలన, చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవద్దు అని చెప్తూ ఇలాంటి వాటిపై పాటలు కావాలని అన్నారు. మీసాల రామన్న గంధం నాగరాజ్ లు పాటలు పాడినందుకు ఎస్పీ సునీత రెడ్డి మీసాల రామన్న ను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఎస్పీ సునీత రెడ్డి స్పందిస్తూ, భవిష్యత్తులో మహిళలపై అగయిత్యాలు, బాలకార్మికుల వ్యవస్థ, డ్రగ్స్, తదితర అంశాల పైన ప్రజలను చైతన్య చేయడానికి, మీ పాటలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కాలేజీ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా చైతన్యం చేయాలని, తను కూడా అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మీసాల రామన్న ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పెబ్బేటి వెంకటేష్, రాజనగరం రాజేష్, విజయ్ కుమార్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కుష్బూ గుప్తా కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు





**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాకు నూతనంగా నియమించ బడిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ హరిప్రియను బుధవారం టీఎన్జీవో నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కే.శంకర్, రాష్ట్ర ఉద్యోగుల సంఘం జాయింట్ సెక్రటరీ ఎం. శంకర్, నాయకులు బాలు నాయక్ గంగు రామ్ నాయక్, సుభాష్ నాయక్, శంకర్, గంగ్యా నాయక్, దేవుజా నాయక్ పాల్గొన్నారు.

## పదరలో విజయవంతమైన వైద్య శిబిరం.



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలో పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనులకు. ఇతరులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనది. ఈ వైద్య శిబిరానికి పదర సర్పంచ్ రాయ ఎల్లమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ వైద్య శిబిరంలో కంటి. హృదయ. క్యాన్సర్ వంటి గైనిక్ చిన్నపిల్లల వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేయించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 150 మంది గిరిజనులకు. ఇతరులకు వైద్య పరీక్షలు అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ పావని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ యాదవ్. మాజీ ఎంపిటిసి సునీత శ్రీనివాస్, డాక్టర్ విష్ణు. సూపర్వైజర్ అంజలమ్మ. హెల్త్ అసిస్టెంట్లు మల్లయ్య. మురలీధర్ రావు. స్వామి. కృష్ణ. ఎమ ఎల్ హెచ్ పి ఓ లు స్వప్న. ఝాన్సీ. సుజాత. అంజలి. ఏఎన్ఎంలు. పార్వతి. రజిత. దయాకర్. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కృషి



**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలం కోన్నూరు తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ లక్ష్మీనారాయణ తీసుకుంటున్న చర్యలు గ్రామ ప్రజలు ప్రశంసలు పొందుతున్నాయి. గ్రామంలోని మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు తాగునీటి సౌకర్యం అంటే చాలా అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజలు కూడా సర్పంచ్ చేస్తున్న పనులకు మద్దతు తెలుపుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు గ్రామంలోని వార్డు సమస్యలు అన్ని అధికారులు కలిసి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి చేయాలని నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న ఈ అభివృద్ధి పనులతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తోటి విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ




**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వత్తగుండ్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెబుతూ, ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. విద్యార్థులు ఉన్నతాధికారులుగా కలెక్టర్ గా సింధు, ఎంఈఓ అవినాష్, డిఈఓ ఉదయ్, హెచ్ఎం గౌతమి, పిఈటి ఈశ్వర్ లతో పాటు 19 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, సుదర్శన్, సరిత, కురుమూర్తి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా అన్నింటికీ ప్రామాణికం పకడ్బందీగా జనగణన చేపట్టాలి : అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 2027 జనగణన పై ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని, ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కేటాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణన కోసం ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు. జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు. 2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనగణనకు గాను అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లను నియమించాలని, చురుకైన వ్యక్తులను నియమించాలని ఆయన ఆదేశించారు రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్ వైజర్లుగా నియమించాలని, ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమించాలని, మార్చి 31 నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని, అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఏన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ బి.లాజర్ మాట్లాడుతూ జన గణనలో సూపర్ వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు, చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు. జనగణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, 2011లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ విడత యాప్ లో ఎన్యుమరషన్ చేయడం జరుగుతుందని, సూపర్ వైజర్లు కూడా ఆన్ లైన్ లోనే వీటిని సరి చూసుకోవచ్చు అని, పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమోదు చేయవలసి ఉంటుందని, జనగణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ కాఘవాహన్, డిఆర్డిఓ మొగులప్ప, డిఇఓ గోవిందరాజులు, డిపివో సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీపివో శ్రీదేవి, ఎస్ వో సుల్తాన్, విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సీఈవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...

### - ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాల విధులను నిర్వహిస్తూ తరగతులు బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్గా వరుణ్ తేజ్, డీఈవోగా యశ్వంత్, ఎంఈఓగా అలేఖ్య, కాంప్లెక్స్ హెచ్ఎంగా చంటి, ప్రధానోపాధ్యాయులుగా శ్రీజ వ్యవహరించారు. విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరిస్తూ చూపిన బోధనా నైపుణ్యాలను ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పునుంతల మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజు పొందిన ఆనందాన్ని భవిష్యత్తులో కూడా పొందాలంటే బాగా చదువుకుని తమలక్ష్యాలనుసాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, ఆంజనేయులు, చందన, సంగీత విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. జిల్లా తనిఖీ బృందం అధికారి కేతావత్ బిచ్య నాయక్, సభ్యులు రవిందర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** సీఐ శివకుమార్, ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఆటోలో ఎక్కువగా ఎక్కించకూడదని, ప్రతి వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు. డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రయాణికుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఫేక్ కాల్స్, ఫేక్ లింకులు లేదా ఏపీకే ఫైల్స్ను మొబైల్ ఫోన్లలో ఓపెన్ చేయకూడదని, అనుమానాస్పద మెసేజ్లు లేదా కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నేరమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందారు. పోలీసులు ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటిస్తామని ఆటో డ్రైవర్లు తెలిపారు.

## బోడోనిగుట్ట తండాలో 72 లక్షలతో అభివృద్ధిపనులు ప్రారంభం

### - ఎంపీ డీకే అరుణకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ రఘునాథ్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న బోడోని గుట్ట తండా గ్రామపంచాయతీ అభివృద్ధికోసం 72 లక్షలతో పనులు ప్రారంభమయ్యాయని సర్పంచ్ రఘునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎంపీడీకే అరుణ గ్రామపంచాయతీ లో అభివృద్ధి పనుల నిర్మాణం కోసం 72 లక్షలు మంజూరు చేయించిందని ఆయన తెలియజేశారు. ఈ 72 లక్షల నిధులు గ్రామంలో సిసి రోడ్లు ,ఐమాక్స్ లైట్లు, మహిళా సమైక్య బిల్డింగ్ వంటి అభివృద్ధి పనులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తండాలో ఉన్న ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు పంచాయతీరాజ్ అధికారులు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారని సర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా ఎంపీడీకే అరుణ బుడోని గుట్ట తండా అభివృద్ధి కోసం 72 లక్షల నిధులు మంజూరు చేసినందుకు బిజెపి మండలఅధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ రఘునాథ్ ,బిజెపి నాయకులు వెంకటేష్ నాయక్, ధన్యవాదాలు తెలియజేశారు. తండా అభివృద్ధి కోసం మహబూబ్నగర్ జిల్లా ఎంపీ నిధులు నుండి నిధులు మంజూరు చేసినందుకు సంతోషంగా ఉందని సర్పంచ్ తెలిపారు.

## విద్యార్థులకు ప్రయోగిక పద్ధతిలో నేర్పడంతో విద్య ఆసక్తి పెరుగుతుంది

### - ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** విద్యార్థులకు సైన్స్ గణిత శాస్త్రాలను ప్రయోగిక పద్ధతిలో ఏర్పడడం వల్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుంది దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి అన్నారు బుధవారం ఎమ్మెల్యే జిఎంఆర్ మండలంలోని లాల్ కోట గ్రామంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న అంగన్‌వాడీ కేంద్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బలపడాలంటే ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్యా వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రో ల్యాబ్ మరియు మ్యాథ్స్ ల్యాబ్‌లను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి వాటి వినియోగ విధానం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆ పరికరాల ద్వారా నేర్చుకుంటున్న విధానాన్ని గమనించి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. సైన్స్ మరియు గణిత శాస్త్రాలను ప్రాయోగిక పద్ధతిలో నేర్పడం వల్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని, వారి ఆలోచనా శక్తి అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే , పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఆధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యా రంగ అభివృద్ధి కోసం ఆయన చూపిస్తున్న చొరవ నాయకత్వం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని చదువులో ముందుకు సాగాలని, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి సూర్యన్యూస్:** గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివసేనారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా గ్రామ అధ్యక్షులుగా మండల అధ్యక్షులుగా వివిధ ఆర్గనైజేషన్ లో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల మనకెందుకులే అనే ధోరణి విడనాడాలని మనకెందుకులే అనుకునే వారెవరు రాజకీయంగా రాణించలేరని అలాంటి వారి సావాసంలో మనం ఉండకూడదు అన్నారు నాకేంటి అనే ధోరణి వదిలేసి నేనున్నానుగా అంటూ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అందరం కలిసి ముందుకెళ్తే గ్రామాల్లో మనకు ఎదురుపడే వారే లేరని ప్రతిపక్షాలన్నిటికీ పాత్ర వేయచునని అన్నారు గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లా అధ్యక్షులు శివ శివారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిలు కార్యకర్తలకు సూచించారు అధ్యక్ష పదవి కోసం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తుదారుల వివరాలు పూర్వపరాలను పరిశీలించి కమిటీని త్వరలోనే ప్రకటించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్య శిలారెడ్డి శివన్న తాడిపర్తి సర్పంచి లోకా రెడ్డి మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్ ఉన్నారు

## గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఒక వరం
- ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- లిపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో
- సొంతింటి కళ నెరవేర్చాం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి







**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వివిధ వైద్య పరీక్షలకు గాను వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆసుపత్రిలోని ఆర్థోపెటిక్ ,కంటి పరీక్షలు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, టీబీ పరీక్షలు, గైనకాలజిస్ట్ తదితర పరీక్షలకు గాను వైద్య శిబిరాలను పరిశీలించారు. గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రజా వైద్యులు అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన మందులను అందజేయాలన్నారు. ప్రజా వైద్యానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీ స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. లాల్ కోట లోని ఉన్నత పాఠశాలలో 12 లక్షలతో అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి, 10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం , 30 లక్షలతో చేపట్టనున్న గౌడన్ నిర్మాణానికి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుండడానికి ఈ అభివృద్ధి పనులే నిదర్శనమని ఆయన తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కళ ను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గ్రామంలో మంగలి కొండప్ప, ఇమామ్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఒక వరమన్నారు. మండలంలోని 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. నెల్లికొండి, సీతారాంపేట గ్రామాలకు చెందిన ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డి వెంకటన్న ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శశికాంత్, తహసిల్దార్ కె ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ప్రజా వైద్యురాలు శిరీష, దేవరకద్ర మార్కెట్ చైర్మన్ కథలప్ప,విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సర్పంచులు మానస దశరథ్, గోపాల్, ఈశ్వర్ సింగ్, దామోదర్ ,పార్టీ నాయకులు ఎస్ వెంకటేష్, వట్టెం శివకుమార్, దామోదర్, జి జి ,పౌలు మహమూద్, వజీర్ బాబు, బత్తుల బాలరాజ్, శ్రీనివాస గౌడ్ జి, పిలోగు ,ఎస్ శేఖర్ ,ఎస్ ఆర్ శ్యాం సన్ గౌస్ చాకలి అశోక్ ,ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్న కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి 20 ఏళ్ల జైలు శిక్ష

- 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధింపు
- కోర్టు తీర్పుతో నేరస్తుల్లో గుబులు
- ఎంతటి వారైనా బాలికలపై దారుణాలకు పాల్పడితే జీవితాంతం జైలే గమ్యం
- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** కన్నకూతురిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నేరం రుజువవ్వడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు.20 వేల జరిమానా విధిస్తూ వనపర్తి జిల్లా. ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత బుధవారం 11-03-2026 నాడు కఠిన తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, తెలిపారు. వనపర్తి జిల్లా పానగల్ మండలానికి చెందిన వల్లెపోలు కురుమయ్య తన సొంత కూతురుకు బుక్కులు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి, పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామ సమీపంలో జూరాల కాల్వ వద్ద తేది 3-05-2025 న మధ్యాహ్న సమయంలో తన సొంత కూతురిపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లికి తెలియజేయగా, తేది 7-05-2025 న తల్లి పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేశారు కొత్తకోట సీఐ రాంబాబు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు సేకరించడం, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేయడం అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేయడం జరిగింది. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుని పై కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, గారి ఆదేశాల మేరకు సీఐ రాంబాబు, ఎస్సై యుగంధర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు కానిస్టేబుల్ సంజీవయ్య సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడిపై నేరం నిరూపితమైందని నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు .20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ. సమాజాన్ని కుదిపేసే ఎంతటి వారైనా నేరాలకు పాల్పడిన వారిపై న్యాయస్థానం కఠిన శిక్షలు విధించడం ద్వారా నేరస్తుల్లో భయం నెలకొల్పుతోందని తెలిపారు. ఇలాంటి తీర్పులు సమాజానికి రక్షణ కవచం లాంటివి. నేరం చేయాలనే ఆలోచనకే నేరస్తుల్లో భయం కలిగించేలా న్యాయవ్యవస్థ వ్యవహరిస్తోందని అన్నారు. జిల్లాలో నేరాలకు పాల్పడిన వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందని, బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, అన్నారు ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# రాయచూర్ బంద్ వాహనాలను యాద్గిర్ వైపు మళ్లింపు

## - మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై నవీద్




**కృష్ణ సూర్యన్యూస్:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో కొనసాగుతున్న బంద్ నేపథ్యంలో బుధవారం తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల ద్వారా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచూర్ వైపు వెళ్లే 167 జాతీయ రహదారి పై వాహనాలను కృష్ణ మండలం టై రోడ్ జంక్షన్ వద్ద నిలిపి జాతీయ రహదారి 150 యాద్గిర్ వైపు మళ్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారని తెలిపారు. బంద్ కారణంగా రాయచూర్ వైపు ప్రయాణించే వాహనాలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణం చేయాలని సూచించారు. రాయచూర్ వైపు వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అక్కడే బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ బందోబస్తులో ఎస్సై లు ఎస్.ఎం. నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : మున్సిపల్ కమిషనర్



**ఆత్మకూరు/సూర్యన్యూస్ :** ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణి అధ్యక్షత వహించగా,వైస్ చైర్మన్ ఎం.శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్, కౌన్సిలర్లు మరియు సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు, ఆస్తి పన్ను వసూళ్లు వంటి వివిధ అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు అవసరమైన పలు తీర్మానాలు ఈ సమావేశంలో ఆమోదించబడ్డాయి. మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పన్నుల వసూళ్ల పెంపు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి విషయాల్లో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి కృషి : సర్పంచ్. యాదమ్మ వెంకటయ్య గౌడ్



**వెల్దండ. సూర్య న్యూస్ :** గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు బుధవారం. మండల కేంద్రంలో 3వ వార్డు లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.5 లక్షల వ్యయంతో సి.సి. రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్. ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్. మట్ట. యాదమ్మవెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ. మండల కేంద్రంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు వాకాబు చేసుకుంటూ. ఆ సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో. ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. పంచాయతీ కార్యదర్శి గిరి. వార్డు సభ్యులు. బాదేపల్లి రమేష్. ముదిగొండ కవిత రమేష్. గోసుల కొండయ్య. పిల్లి. దేవేందర్. రేవెల్లి మానస రాజు. బాదేపల్లి రమేష్, సిరసనగండ్ల. శేఖర్. వాణి పురుషోత్తమా చారి. మల్లీశ్వరి రంగనాథం. నాయకులు గోపి రెడ్డి రాఘవరెడ్డి కొయ్యల పుల్లయ్య. హమీద్ .మంగళగిరి శీను. మాడుగుల శంకర్. జోగు రవికుమార్. ఈదులపల్లి రాజు. మట్ట మల్లేష్ గౌడ్. అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం నుండి మాదకద్రవ్యాలను తరిమికొట్టాలి : డిఈఓ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బుధవారం జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయిలో ప్రహరీ క్లబ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపినప్పుడు మాత్రమే మాదక ద్రవ్యాలను తరిమికొట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆనందదాయకమైన జీవితానికి ఆటలు సంగీతం మంచి ఆరోగ్యం మంచిగా చదువుకోవడం అనే అంశాలు అలవాటు చేసుకోవాలని సూచించారు. శత్రు దేశాలు భారతదేశాన్ని బలహీనపరచడానికి ఈ డ్రగ్స్ మహమ్మారి అని దీనిని దేశ ఎల్లలు దాటేవరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్నెంట్ నరసింహారెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో మాదకద్రవ్యాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఒకవేళ మీచుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నట్టయితే యాంటీ డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908కు ఫోన్‌చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో తీసుకున్న శిక్షణ మరియు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని అన్నారు. కమ్యూనిటీ మొబిలైజర్ అధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ,ప్రతి పాఠశాలలో ప్రహరీ క్లబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు పోస్టర్ మేకింగ్ మరియు డ్రగ్ అబిస్ అవగాహన కార్యక్రమాన్ని చిత్తూరులో చేసిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్లు కే.సుమన్ మహారాజ్ వి.శశిరేఖ పి.ఈశ్వరములతో పాటు అబ్దుల్ బాసిద్గారు, సిఆర్‌పి మొగులయ్య, నరేష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశాలకు సిద్ధం చేయండి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్,సూర్య న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 తేదీ వరకు నిర్వహించే సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చివరి దశ నిర్మాణంలో ఉన్న 2711 ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరమ్మ ఇండ్ల, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో 10383 ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 7735 ఇండ్లు గ్రౌండ్ కాగా, 2648 ఇందిరమ్మ ఇల్లును ఇంకా ఎందుకు నిర్మాణా పనులను ప్రారంభించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి ఏప్రిల్ 26 తేదీ వరకు నిర్వహించే సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని,ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవచూపాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టి పనులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ పీడీ సంగప్ప, డిపిఓ శ్రీరాములు డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**కోడేరు, సూర్యన్యూస్:** మండలపరిధిలోని నార్యనాయక్ తండాకు అంగన్వాడి భవనం మంజూరు కావడంతో భవన నిర్మాణానికి సర్పంచ్ ముడావత్ శివ నాయక్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు సహకారంతో నార్య నాయక్ తండాకు అంగన్వాడి భవనం మంజూరు అయిందని ఇట్టి భవనానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 8 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు సహకారంతో భవిష్యత్తులో నార్య నాయక్ తండ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ ముడవత్ శివ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిందు పీర్య, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాండవాసులు యువకులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట,
వనపర్తి జిల్లా : పాన్‌గల్, కొత్తకోట
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్,
అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి,
గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా :
నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**